# మాదిరి ప్రశ్న పత్రం

ప్రథమ సంవత్సరం

**పార్ట్- II ద్వితీయ భాష - తెలుగు - పేపర్ - 1**

పద్య - గద్య - ఉపవాచకం వ్యాకరణం - లేఖలు -వ్యాసాలు

సమయం : 3 గంటలు మొత్తం మార్కులు : 100

సూచన : ప్రశ్న పత్రం ప్రకారం వరుస క్రమంలోనే సమాధానాలు రాయాలి.

I. అ. ఈ పద్యాల్లో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించండి

1 X 4 = 4 మార్కులు

1. అతి లోకోత్తరుడైన ..... శోకింపకెట్లుండుదున్
2. విసిగి విరక్తిచేంచేదెలుంగు ................ తీయదనంబున భావసంపదన్

ఆ ఈ పద్యాల్లో ఒకదానికి భావం రాయండి. 1 X 4 = 4 మార్కులు

1. విగత జీవుండై పడియున్న వేదమూర్తి
యతని చేత సంజీవితుండై వెలింగె
దనుజమంత్రి యుచ్చారణ దక్షుచేత
సభిహితంబగు శబ్దంబు నట్లపోలె

2. కరిమర్థి నెదురుగాం జని
పరిరంభణ మాచరించి బంధు స్నేహ
స్ఫురణన్ దోడ్కైచ్చి సమా
దరమునం గూర్చిండం బెట్టిం దన తల్పమునన్.

II వీటిలో మూడింటిని విడదీసి సంధి పేరు, సూత్రం రాయండి

3 X 3 = 9 మార్కులు

1. పుండలీకాక్షుడు
2. పంపువోయి
3. మహేంద్ర
4. నిట్టూర్పులు
5. అభ్యుదయము
6. తనువెల్ల

III వీటిలో మూడింటిని విగ్రహవాక్యాలు రాసి, అవి ఏ సమాసాలో తెలపండి

3 X 2 = 6 మార్కులు

1. విగతజీవుడు
2. పాదపద్మము
3. తుంగభద్రానది
4. ముసలిఅవ్వ
5. ముప్పొద్దులు
6. దేవాసురులు

IV వీటిలో ఐదింటిని సొంతవాక్యాలలో రాయండి 5 X 1 = 5 మార్కులు

1. అందెవేసిన చేయి
2. అడవిగాచిన వెన్నల
3. కంటికి రెప్పలాగ
4. చేదోడు వాదోడు
5. తామర తంపర
6. కుసుమం
7. ఉడతాభక్తి
8. నేతి బీరకాయ
9. పానకంలో పుడక
10. ఈడుజోడు

V అ) వీటిలో నాలుగింటికి ఒక్కవాక్యంలో సమాధానాలు రాయండి ?

4 X 1 = 4 మార్కులు

1. కవిత్రయం అంటే ఎవరు ?
2. పాల్కురికి సోమనాథుని జన్మస్థలమేది ?
3. మధురస్నేహం ఏ గ్రంథంలోనిది ?
4. గబ్బిలం కథానాయకుడెవరు ?
5. తీరం వదలి సముద్రంలోకి పోతున్న చప్పుడు దేనిది ?
6. శ్రీకృష్ణుని బాల్య స్నేహితుడు ఎవరు ?

ఆ) వీటిలో నాలుగింటికి ఒక్కవాక్యంలో సమాధానాలు రాయండి ?

4 X 1 = 4 మార్కులు

1. ఎవడు దేశభక్తుడు కాడు ?
2. కృష్ణశాస్త్రికి ఎక్కడ కూర్చోవాలని ఉండేది ?
3. కూచిపూడి దేనికి ప్రసిద్ధి ?
4. ఏడుకొండలు కొలనులో కోసిన పూల పేరేమి ?
5. ఎల్లోరా అసలు పేరేమి ?
6. మువ్వగోపాలుని ప్రస్తుతించిన వాగ్గేయకారుడెవరు ?

VI. వీటిలో ఒకదానిని 25 పంక్తుల వ్యాసం రాయండి.

1 X 6 = 6 మార్కులు

1. గొడగూచి ముగ్ధత్వాన్ని వివరించండి.
2. కుచేలుడు అనుభవించిన దుస్థితి ఎలాంటిది ?

VII. వీటిలో రెండింటికి సమాధానాలు రాయండి. 2 X 6 = 12 మార్కులు

1. జంబుక వృత్తాంతాన్ని వివరించండి.
2. పల్లెటూరికి పట్టణానికి ప్రధానమైన భేదాలేమిటో రాయండి.
3. వీథి నాటకాలను గురించి రాయండి.
4. ఏడుకొండలు పాత్రచిత్రణలోని విశిష్టతలను తెలపండి.

VIII. అ. వీటిలో రెండిటికి సంగ్రహ సమాధానాలు రాయండి.

2 X 3 = 6 మార్కులు

1. మద్యపానం వల్ల వచ్చే నష్టాలేమిటి ?
2. అంతఃపుర కాంతలు కుచేలుని గురించి ఏమని భావించారు ?
3. విజయనగరపు తెలుగు శోభను వివరించండి.
4. తపాలా బంట్రోతు మ్యాజిక్ సంచిలో ఏమేమి ఉన్నాయి ?

ఆ. వీటిలో మూడిటికి సంగ్రహ సమాధానాలు రాయండి.

3 X 3 = 9 మార్కులు

1. లోకంలో దుర్లభమైనవి ఏవి ?
2. చపలచిత్తుల ప్రవర్తన ఎలా ఉంటుంది ?
3. కరణం జగ్గరాజు కచేరి వేషాన్ని వర్ణించండి.
4. జానపద వాద్య విశేషాల్ని పేర్కొనండి.
5. పూజకోసం తానే సిద్ధమైన ఏడుకొండలు అంతరంగాన్ని వర్ణించండి.
6. తోలుబొమ్మలను సూక్ష్మంగా వివరించండి.

IX. వీటిలో రెండిటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

2 X 3 = 6 మార్కులు

1. సుగతికి జనుగాక యేల శోకింపగన్.
2. ఓసి ! నేడేల పాలొల్లండు ద్రావ.
3. ధరణీ సురుడెంతటి భాగ్యవంతుడో.
4. కట్టుకొన్నాడు సత్కర్తి కుట్టిమంబు.

X. అ. వీటిలో రెండిటికి సమాధానాలు రాయండి ? 2 X 5 = 10 మార్కులు

1. వీరేశలింగం గారి రచనలు.
2. వీరేశలింగం గారు చేసిన దీన స్త్రీ జన సేవ.
3. మనిషిగా - మనీషిగా వీరేశలింగం.
4. వీరేశలింగం గారి వ్యక్తిత్వం.



ఆ. ఈ పేరా చదివి కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

5 X 1 = 5 మార్కులు

1874 లో చెన్నపురిలో కొందరు ప్రముఖులు స్త్రీ పునర్వివాహాన్ని ప్రోత్సాహపరచటానికి ఒక సమాజాన్ని స్థాపించి పనిచేయటం ఆరంభించారని ఇన్ని మండలాలకు ప్రకటనలు పంపారని తెలిసింది. అయితే అది వీరేశలింగానికి చేరలేదు. ఆ సమాజం రెండు సంవత్సరాలవరకు సాధించింది ఏమీలేదు. ఆ కాలంలోనే శ్రీ మహామహో పాధ్యాయ పరవస్తు వెంకట రంగాచార్యులవారు 'పునర్వివాహసంగ్రహ' మనే పేరుతో స్త్రీ పునర్వివాహం శాస్త్ర సమ్మతమేనని 1875వ సంవత్సరంలో ఒక చిన్న పుస్తకాన్ని వ్రాసి ప్రకటించారు. ఆ పుస్తకం ప్రకటించబడినప్పుడు కొక్కొండ వెంకటరత్నం కందుకూరి వీరేశలింగాన్ని, మనలాంటివారు ఇలాంటి వాటిని సహించరాదు దీనిపై ఏదైనా చేయాలని ప్రోత్సహిస్తూ లేఖ వ్రాశాడు. ఇది ప్రజలలో కొంత అలజడి పుట్టించింది. కానీ ఆ సమయంలో వీరేశలింగం భావాలు వేరుగా ఉన్నాయి. వితంతువులకు జరుగుతున్న అన్యాయాలు ఆయన మనస్సును కలచివేస్తున్నాయి. ఆయన స్త్రీ విద్య కోసం అప్పటికే చేయగలిగినంత చేస్తున్నాడు. ఆయన ప్రోత్సాహంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ధవళేశ్వరంలో బాలికా పాఠశాల ప్రారంభం అయింది. చాలామంది తమ పుత్రికలను ఆ పాఠశాలకు పంపుతున్నారు.

1. చెన్నపురిలో దేనికోసం సమాజాన్ని స్థాపించారు ?
2. పరవస్తు వెంకట రంగచార్యులవారు రాసిన పుస్తకం పేరేమిటి ?
3. కందుకూరి వీరేశలింగానికి ఎవరు లేఖ రాశారు ?
4. వీరేశలింగం మనస్సును కలచివేస్తున్న విషయం ఏమిటి ?
5. మొట్టమొదటిసారిగా బాలికా పాఠశాల ఎక్కడ ప్రారంభమైంది ?

XI వీటిలో ఒకదానిని గూర్చి ఉత్తరం రాయండి 1 X 4 = 4 మార్కులు

1. కళాశాల అధ్యక్షులకు సెలవుకోసం ఉత్తరం
2. టెలిఫోన్ శాఖకు ఫోను రిపేరుకొరకు ఉత్తరం
3. ఆకాశవాణికి యువవాణి కార్యక్రమం బాగుందని ప్రశంసిస్తూ ఉత్తరం

XII. వీటిలో ఒకదానిని గురించి వ్యాసం రాయండి. 1 X 6 = 6 మార్కులు

1. మత సామరస్యం.
2. విద్యార్థులు - సాంఘికసేవ.
3. పర్యావరణ పరిరక్షణ.